ప్రజాశక్తి
మంగళవారం 2 సెప్టెంబర్ 2025 5
శ్రీ సత్యసాయి

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సవిత

నిర్మాణ పనులు ఇంకా జరగాల్సి ఉన్న కార్బన్ హార్మోన్ సిటీ

మిలీనియం టవర్స్ పేరుతో ఏర్పాటు చేస్తున్న నూతన ప్రాజెక్టు

ఉనికి కోసమే వైసిపి పాకులాట

ప్రజలకు న్యాయం చేసేది టిడిపినే : మంత్రి సవిత

ప్రజాశక్తి-సోమందేపల్లి

కేవలం ఉనికి కోసం వైసిపి అధినేత జగన్, ఆ పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి సవిత ధ్వజమెత్తారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో సోమవారం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవిత స్థానిక నాయకుల తో పాల్గొన్నారు. ముందుగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛను సొమ్ము అందజేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలు, ఎన్నికల హామీలు అమలు చేయడంలో సిఎం చంద్రబాబు విజయం సాధించారన్నారు. పోలవరం పనులు పూర్తి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కియా తరహా పరిశ్రమలు మరిన్ని ఎపికి రానున్నాయన్నారు. కృష్ణా జలాలను కుప్పం వరకూ తీసుకెళ్లి ప్రతి ఎకరా సాగయ్యేలా చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పింఛన్ల విషయంలో వైసిపి లేనిపోని రాద్ధాంతాలు చేస్తుందన్నారు. అందుకు ఓ వ్యక్తి తనకు చేయి లేదని, అయినా కూటమి ప్రభుత్వం తన పింఛను తొలగించిందని తప్పుడు వీడియో చేసి పోస్ట్ చేయడమే నిదర్శనం అన్నారు. వైసిపి రప్పా రప్పా లాంటి ఎన్ని సినిమా డైలాగులు చెప్పినా వినే వారు ఎవరూ లేరన్నారు. కూటమి ప్రభుత్వానికి ఎదురు లేదని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి ప్రపంచం మొత్తం ఎపి వైపు చూసేలా సిఎం చంద్రబాబు పాలన చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సగర కార్పొరేషన్ ఛైర్మన్ రంగేపల్లి వెంకటరమణ, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి.ఆంజనేయులు, మండల కన్వీనర్ వెంకటేష్, నాయకులు నీరుగంటి చంద్రశేఖర్, సిద్దలింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, మాగేచెరువు సర్పంచి నరసింహులు, ఇర్ఫాన్, భానుకీర్తి, రామకృష్ణ, సూర్యనారాయణరెడ్డి, శివశంకర్‌యాదవ్, లోకేంద్ర, గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రంగన గోపాల్, మహేష్, బ్రాహ్మణపల్లి డీలర్ రవి, రామిరెడ్డి, శ్రీరాములు, జెసిబి శ్రీధర్, కొత్తపల్లి రంగా, జెసిబి హరి, నాగరాజు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారమెక్కువ...వసతులు తక్కువ..!

◆ హార్మోన్ సిటీలో స్థల యజమానులకు తిప్పలు

◆ ఏళ్లుగా మౌలిక సదుపాయల కోసం ఎదురుచూపు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ప్రచారమెక్కువ... పని తక్కువ అన్న చందంగా తయారయింది కార్బన్ హార్మోన్ సిటి సనితీరు. ఇక్కడ నివాస స్థలాలు కొన్న యజమానులు ఏళ్లుగా మౌలిక సదుపాయల కోసం ఎదురుచూపులు చూసే పరిస్థితి నెలకొంది. ప్రాజెక్టు గడువు ముగిసి రెండేళ్లు పూర్తయినా ఇంకా స్థల యజమానులకు మౌలిక సదుపాయలు కల్పించలేదు. దీంతో వారు లబోదిబో మంటూ యాజమన్యానికి గోడు వెళ్లబోసు కుంటూనే ఉన్నారు. అన్ని పనులూ పూర్తవుతాయని వాయిదాలు వేయడం తప్ప పనిలో పురోగతి మాత్రం కనిపించడం లేదు. ఎప్పటికి పూర్తి చేస్తారని కొంత మంది స్థల యాజమానులు ఆదివారం నాడు కార్యాలయం వద్దకెళ్లి సంస్థ యాజమాన్యాన్ని గట్టిగానే నిలదీసినట్టు సమాచారం. ఎప్పటిలాగానే త్వరలోనే పూర్తి చేస్తామని యాజమాన్యాం నుంచి సమాధానం వచ్చింది.

గడువు ముగిసి రెండేళ్లు..!

అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి పంచాయతీ పరిధిలో 78 ఎకరాల్లో జాతీయ ప్రమాణాలతో లేఅవుట్ వెంచర్ వేసి పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని కార్బన్ హార్మోన్ సిటి పేరుతో గోల్డన్ గ్లోబ్ సంస్థ ప్రచారం చేపట్టింది. మొత్తం 755 ప్లాట్లు వేసి అమ్ముతున్నట్టు ప్రకటించడమే కాకుండా ఈ మేరకు అనుమతులు పొందింది. ప్రాజెక్టు అనుమతులు ఎపి రేరా నుంచి పొందుతున్న సమయంలో రెండేళ్ల కాల వ్యవధిలో ప్రాజెక్టు పూర్తి చేస్తామని ప్రకటించింది. 2021 జులై 23వ తేదీన అనుతులు పొందింది. 2023 జులై 10వ తేదీలోపు ప్రాజెక్టును పూర్తిచేస్తామని చెప్పింది. ప్రచారంలో కార్బన్ హార్మోన్ సిటీ అని కార్పొరేట్ పేరు కనిపించేసరికి ధర ఎక్కువైనా చాలా మంది నివాస స్థలాన్ని ఈ ప్రాజెక్టులో కొనుగోలు చేశారు. కాని ఇప్పటికీ ముందు ప్రకటించిన విధంగా మౌలిక సదుపాయాల కల్పన జరగలేదు. దీంతో కొనుగోలు చేసిన వారు లబోదిబో మంటున్నారు.

పూర్తవగానే మిలీనియం టవర్స్ పేరుతో మరో ప్రాజెక్టు

మొదటి ప్రాజెక్టు పూర్తవకనే మిలీనియం టవర్స్ పేరుతో మరో ప్రాజెక్టును 2023లో చేపట్టింది. నాలుగు టవర్స్ నిర్మించి పూర్తి స్థాయి మౌలిక సదుపాయలు కల్పిస్తామని ప్రచారం నిర్వహించింది. ఈ ప్రాజెక్టు గడువు పూర్తవవడానికి 2029 వరకు సమయముంది. ఇప్పటి వరకు ఇక్కడ ముందు చెప్పిన విధంగా ఐటి పరిశ్రమలేవి వచ్చే పరిస్థితులు మాత్రం కనిపించలేదు. ఆ పేరుతో ప్లాట్ల అమ్మకాలు చేసి సొమ్ముచేసుకునే పనిలో సంస్థ ఉన్నట్టు విమర్శలొస్తు న్నాయి. ప్రచారానికి తగ్గట్టు ఆచరణలో పని ముందుకు సాగడం లేదని కొనుగోలు చేసిన వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదన్న విమర్శలున్నాయి. ఎపి రేరా నిబంధనల ప్రకారం జాప్యం జరిగితే సంబంధిత సంస్థపై చర్యలు తీసుకోవాల్సి ఉంది.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-పెనుకొండ

పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ కేశవరావు, వైస్ ప్రిన్సిపల్ కె.జయప్ప సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కామర్స్-1, గణితశాస్త్రం-1, వృక్షశాస్త్రం-1, చరిత్ర-1 అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. దరఖాస్తులను ఈ నెల 6వ తేదీ లోపు కళాశాల కార్యాలయంలో అందజేయాలన్నారు. 8వ తేదీ కళాశాలలో మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామన్నారు. సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్ 55 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. జాతీయ అర్హత పరీక్ష(ఎన్ఈటి)లో ఉత్తీర్ణత, రాష్ట్ర స్థాయి అర్హత పరీక్ష(ఎస్ఈటి), పిహెచ్‌డి కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుందన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్ల నిరసన

ప్రజాశక్తి-పెనుకొండ

వేతనం, ఈపిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించాలని విద్యుత్ మీటర్ రీడర్లు డిమాండ్ చేశారు. వేతనాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని తక్షణం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా పెనుకొండలో మీటర్ రీడర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో సుమారు 300 మంది మీటర్ రీడర్లుగా పని చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఉమ్మడి అనంతపురం జిల్లాలో మీటర్ రీడింగ్ కాంట్రాక్ట్‌ను ఇద్దరు వ్యక్తులకు కేటాయించారన్నారు. అయితే వారు నెలా నెలా సక్రమంగా వేతనాలు, ఈపిఎఫ్, ఈ ఎస్ఐ చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. నవంబర్-2024లో చెల్లించాల్సిన ఈపిఎఫ్ అమౌంట్ సరిగ్గా చెల్లించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఏప్రిల్-2025కు పిఆర్ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా ఈపిఎఫ్, ఈఎస్ఐ చెల్లించాల్సి ఉండగా ఇంతవరకూ చెల్లించలేదన్నారు. ఈ విషయంపై జులై 30వ తేదీన జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీర్(ఎస్ఈ) కార్యాలయం వద్ద ధర్నా చేపట్టగా నెలలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా ఇంతవరకూ పరిష్కారం కాలేదన్నారు. ఇకనైనా ఆయా సమస్యలను పరిష్కరించాలని, సకాలంలో వేతనాలు చెల్లించేంత వరకూ విద్యుత్ బిల్లులు తీయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మీటర్ రీడర్లు బాబా, నరేష్, నరేంద్ర, శ్రీకాంత్, దాము, నరేష్, మురళి, అంజి, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టిన మీటర్ రీడర్లు

పకడ్బందీగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు

అనంతలో జిఎంఆర్ గ్రౌండ్ స్థలాన్ని పరిశీలించిన కూటమి నేతలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 10వ తేదీన అనంతపురం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను కూటమి నేతలు పరిశీలించారు. సోమవారం సాయంత్రం అనంతపురంలోని జిఎంఆర్ గ్రౌండ్‌లో స్థలాన్ని ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు సంయుక్తంగా పరిశీలించారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, టిజి.భరత్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, విప్ కాలవ శ్రీనివాసులు, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, పరిటాల సునీత, గుమ్మనూరు జయరాం, బండారు శ్రావణిశ్రీ, అమిలినేని సురేంద్రబాబు, ఎంఎస్.రాజు, కందికుంట వెంకటప్రసాద్ తదితరులు పరిశీలించి అక్కడి ఏర్పాట్లపై చర్చించారు. బహిరంగ సభ వేదిక, ప్రజలు కూర్చొనే సభాప్రాంగణం తదితర అన్నింటి గురించి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అనంతపురంలో కూటమి మహాసభను 6వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్లు, అన్నదాత సుఖీభవ, తల్లికివందనం, ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టేవారన్నారు. ఈ నెల 10వ తేదీన అనంతపురంలో నిర్వహించి 'సూపర్‌హిట్' సభను దాదాపు 3.50 లక్షల మందితో నిర్వహించబోతున్నామన్నారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు సభ ఉంటుందని తెలిపారు. ఇందులో ఉమ్మడి జిల్లా నాయకులే కాకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజా ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉమ్మడి జిల్లా కూటమి నేతలు

నూతన గృహాలకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-లేపాక్షి

మండల వ్యాప్తంగా అర్హులు నూతన గృహాలకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటనారాయణ సూచించారు. స్థానిక గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో సోమవారం హౌసింగ్ ఏఈ నరేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మండలంలో 300 గృహాలు మంజూరు కాగా ఇప్పటి వరకూ 50 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయ న్నారు. మిగతా 250 గృహాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. తగిన నిధులు ఉన్నాయని, ఇల్లు పూర్తి చేసిన వారికి వెంటనే బిల్లులు చెల్లిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలకైతే అదనంగా రూ. 75 వేలు, బిసిలకు రూ. 50వేలు ఇస్తామన్నారు. ఇప్పటి వరకూ నూతన ఇళ్ల మంజూరు కోసం 872 దరఖాస్తులు అందా యని, ఇంకా ఎవరైనా ఇల్లు లేని వారు ఉంటే సంబంధిత సచివాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్ లాగిన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎవరూ మధ్యవర్తులను ఆశ్రయించ వద్దని, ఎవ్వరికీ డబ్బులు ఇవ్వాల్సిన పని లేదన్నారు. అర్హులందరికీ మంజూరు చేస్తామన్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధి కారి సుదర్శన్, ఎంపిడిఒ నరసింహమూర్తి, మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి వెంకటనారాయణ

అక్రమంగా చెరువు మట్టి తరలింపు

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని రొద్దం చిన్న చెరువు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. కొందరు అక్రమార్కులు రొద్దం చుట్టుపక్కల ఏర్పాటు చేసిన లే అవుట్లతో పాటు ఇళ్ల ముందు, నూతనంగా నిర్మిస్తున్న గృహాల పునాదు లకు ఎక్కువగా మట్టిని తరలిస్తూ జేబులు నింపుకొంటున్నారు. ఈ క్రమంలో ఓ జెసిబి యజమాని ఎలాంటి అనుమతి లేకుండా రొద్దం చిన్నచెరువులో ఓ జెసిబి ఏర్పాటు చేసి 7, 8 ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించి సొమ్ము చేసుకొంటున్నారు. ఆయన నిర్ణయించిన ధర ప్రకారమే ట్రాక్టర్ మట్టిని విక్రయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఈ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా నడిపిస్తు న్నారు. ఈ విషయంపై తహశీల్దార్‌ను వివరణ కోరగా చెరువు మట్టిని తరలించడానికి ఎవరు అను మతి పొందలేదన్నారు. ఎవరైనా చెరువులో అక్రమంగా మట్టిని తరలిస్తే చర్యలు తీసుకొంటామని స్పష్టం చేశారు.

అనుమతి లేకుండా చెరువు మట్టి తరలిస్తున్న జెసిబి యజమాని



ఎంపిడిఒ నరేంద్రకుమార్‌కు వినతి పత్రం ఇస్తున్న వ్యకాసం నాయకులు

విద్యుత్ సౌకర్యం కల్పించండి

జగనన్న కాలనీ వాసుల వినతి

ప్రజాశక్తి-గోరంట్ల

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం మండలం లోని ఎముకలగుట్టపల్లి వద్ద ఉన్న జగనన్న కాలనీ వాసులు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఒ నరేంద్రకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. వ్యకాసం నాయకులు మాట్లాడుతూ జగనన్న కాలనీలో ప్రధానంగా విద్యుత్ లైన్‌కు సరఫరా లేక రాత్రిపూట వీధిలైట్లు వెలగడం లేదని, దీంతో విషపురుగుల భయంతో రాత్రి వేళ ఇంటి నుంచి కాలు బయట పెట్టాలంటే జంకే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. దీనికి తోడు కాలనీలో ముళ్లపొదలు ఏపుగా పెరిగాయని, పారిశుధ్యం పడకేసిందని పేర్కొన్నారు. స్పందించిన ఎంపిడిఒ జగనన్న కాలనీలో సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యకాసం నాయకులు లోకేష్, భాస్కర్, ఆంజనేయులు, ప్రదీప్, రామాంజనేయులు, పాల్గొన్నారు.

స్థానిక వ్యాపారంపై 'మోర్' దెబ్బ

గ్రామాలకూ విస్తరిస్తున్న సూపర్‌మార్కెట్ సంస్కృతి

ఆందోళనలో చిరు వ్యాపారులు

ఒకప్పుడు నగరాలు, పట్టణాలకే పరిమితమైన షాపింగ్ మార్ట్ సంస్కృతి ఇప్పుడు మండల కేంద్రాలకు కూడా వ్యాపిస్తోంది. దీంతో స్థానిక చిరువ్యాపారుల జీవితాలు బుగ్గి అవుతున్నాయి. కార్పొరేట్‌ల వ్యాపార ప్రకటనలు, వారు ఇస్తున్న ఆఫర్ల మోజులో పడి జనాలు కూడా మోర్ వంటి షాపింగ్ మాల్‌కు క్యూ కడుతున్నారు. దీంతో చిన్నా చితక వ్యాపారులు వ్యాపారాలు లేక విలవిలలాడుతున్నారు. ఈ పరిస్థితే ఇప్పుడు నార్పల వ్యాపారులక వచ్చింది. ఇటీవల మండల కేంద్రంలో ప్రారంభమైన మోర్ షాపింగ్ మాల్‌తో చిన్న చిన్న వాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపారాలు లేకపోవడంతో ఇప్పటికే కొన్ని దుకాణాలు మూతబడ్డాయి. మరి కొందరు సంక్షోభంలో కూరుకుపోతున్నారు.

ప్రజాశక్తి-నార్పల

అన్నిహంగులతో మండల కేంద్రంలో మోర్ షాపింగ్ మాల్ ప్రారంభమైంది. దీంతో స్థానిక కిరాణా, ఫ్యాన్సీ స్టోర్లు, కూరగాయలు, పండ్ల వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడో పెద్దపెద్ద పట్టణాలకు పరిమితమైన మాల్స్ ఇప్పుడు మండల కేంద్రాలకు కూడా పాకడంతో చిరువ్యాపారులు ఉపాధిని కోల్పోతున్నారు. ఎందుకంటే చిన్న చిన్న వ్యాపారాలు దెబ్బతిని రోడ్డున పడుతున్నారు. మండల కేంద్రంలో కూడా ఇదే పరిస్థితి దాపురించిందని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రంలో ఏర్పాటైన మోర్ షాపింగ్ మాల్‌లో రకరకాల ఆఫర్లు పెట్టి గ్రామీణ ప్రాంత ప్రజలను ఆకర్షిస్తున్నారు. దీంతో చిన్న చిన్న వ్యాపారులు, రోడ్లపై వ్యాపారాలు చేసే వారి పరిస్థితి దయనీయంగా మారింది. షాపింగ్ మాల్ పడ్డాక స్థానిక గూగూడు రోడ్డులో ఉన్న పలు దుకాణాలను ఎత్తివేశారు. మోర్ షాపింగ్ మాల్ ఆకర్షణీయమైన ఆఫర్లకు ఇంకా ఎన్ని దుకాణాలు మూతపడతాయోనని వ్యాపారులు చర్చించుకోవడం బాధాకరం. ఇప్పటికైనా స్థానిక వ్యాపారుల ఇబ్బందులను గుర్తించి ఇలాంటి కార్పొరేట్ దుకాణాలకు అనుమతులను రద్దు చేయాలని కోరుతున్నారు. అంతేగాకుండా తమకు జరుగుతున్న అన్యాయానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అండగా నిలవాలని వేడుకుంటున్నారు.

అనంతపురం జిల్లా నార్పలలో ఇటీవల ప్రారంభించిన మోర్ షాపింగ్ మాల్

మా కడుపు కొడుతున్న సూపర్ మార్కెట్

ఇటీవల నార్పలకు దాపురించిన మోర్ షాపింగ్ మాల్ మా కడుపు కొడుతోంది. మోర్ వ్యాపార సంస్థ ప్రారంభించినప్పటి నుంచి వ్యాపారాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. గూగూడు రోడ్డులో చాలా దుకాణాలు ఇప్పటికే ఎత్తివేశారు. ఇలాంటి కార్పొరేట్ వ్యాపారాలను గ్రామస్థాయిలో ప్రోత్సహించి చిరు వ్యాపారుల కడుపు కొట్టొద్దు..

పూసల వెంకటేష్, స్టీల్ సామాన్ల దుకాణ నిర్వాహకుడు

తగ్గిన వ్యాపారాలు

నార్పలలో మోర్ షాపింగ్ మాల్ ప్రారంభమైనప్పటి నుంచి కిరాణా దుకాణాల్లో పూర్తిగా వ్యాపారాలు తగ్గిపోయాయి. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే దుకాణాలకు బాడుగలు కూడా కట్టుకోలేం. ఇప్పటికే కొన్ని దుకాణాలు మూత బడ్డాయి. ఇలాగే కొనసాగితే మరిన్ని దుకాణాలు మూతపడే అవకాశం ఉంది.

-మహేష్, కిరాణా వ్యాపారి

అమ్ముడుపోక కుళ్లిపోతున్న పండ్లు

మోర్ వ్యాపార సంస్థ ఏర్పాటు చేసినప్పటి నుంచి పండ్ల వ్యాపారం తగ్గిపోయింది. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అనంతపురం నుంచి తెచ్చిన పండ్లు అమ్ముడుపోక బుట్టల్లోనే కుళ్లిపోతున్నాయి. మోర్‌లో ఫ్రిడ్జ్‌లో పెట్టి అమ్మకాలు చేస్తుండటంతో తమ వద్ద ఎవరూ కొనడం లేదు. దీంతో కుటుంబాల పోషణ భారంగా మారింది.

- లక్ష్మీదేవి, పండ్ల వ్యాపారి

మా వద్దకు ఎవరూ రావడం లేదు..

మోర్ వ్యాపార సంస్థ ప్రారంభమైనప్పటి నుంచి తమ వద్ద పండ్లు ఎవరూ కొనడానికి రావడం లేదు. ఎక్కడో పెద్దపెద్ద పట్టణాల్లో ఉండే దుకాణాలు మండల ప్రాంతాలకు రావడం మంచిది కాదు. మాల్ రావడం వల్ల రెక్కాడితేగాని డొక్కాడని మాలాంటి వారి పరిస్థితి దయనీయంగా మారుతోంది. ప్రభుత్వాలు స్పందించి తమను ఆదుకోవాలి.

- చిట్టెమ్మ, అరటికాయల వ్యాపారి

మహిళా సాధికారతే కూటమి లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట

పుట్టపర్తిలో ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీమంత్రి, తదితరులు

ప్రజాశక్తి - కదిరి టౌన్

మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసిన నేపథ్యంలో సోమవారం కదిరి పట్టణం మదనపల్లి రోడ్డులోని పీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. కదిరి పట్టణంలోని 332 సంఘాలలోని 3320 మంది సభ్యులకు రూ. 28.23 కోట్ల విలువైన మెగా చెక్కును, స్త్రీ నిధికి సంబంధించి 1127 మంది సభ్యులకు రూ. 9.52 కోట్ల విలువైన మెగా చెక్కును ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నర కాలంలోనే సూపర్ సిక్స్ హామీలు అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పార్థసారథి, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి క్రైమ్ : ఏ రంగంలోనైనా రాణించే శక్తి సామర్థ్యాలు మహిళలకే ఉన్నాయని ప్రతి మహిళ ఆర్థికవేత్త కావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం నుంచి గణేష్ సర్కిల్ మీదుగా అబ్దుల్ కలాం షాదీ మహల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సింధూర రెడ్డి తో పాటు మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయన్నారు. మహిళలను ఆర్థికవేత్తలుగా మార్చాలని ఉద్దేశంతో వెలుగు సంఘాల ద్వారా మహిళా సంఘాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా అభ్యున్నతికి ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారన్నారు. పొదుపు చేసే శక్తి మహిళలకు మాత్రమే ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, వాటిని సరి చేసుకుంటూ కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ రాష్ట్రంలో అభివృద్ధికి కృషి చేస్తోందని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో హంద్రీనీవా కాలవ ద్వారా 193 చెరువులకు నీరు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలతోనే దేశ ఆర్థిక అభివృద్ధి సాధ్యమన్నారు. గత పాలకుల చేతగానితనం వల్ల రాష్ట్రం అన్ని విధాల నష్టపోయిందన్నారు. అనంతరం మహిళా సంఘాలకు మంజూరు అయిన 84.24 కోట్ల బ్యాంకు లింకేజీ శ్రీనిధి రుణాల సంబంధించి ఆర్థిక సహాయ మెగా చెక్కును ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతులమీదుగా మహిళలకు అందజేశారు. తొలిసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నేటితో 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డిపిఎం పద్మావతి, ఎపిఎం పద్మావతి, మహిళా నాయకురాళ్లు నారాయణమ్మ, మెప్మా సిఎంఎం రమాదేవి, కూటమి నాయకులు బోయ రామాంజనేయులు, సామకోటి ఆదినారాయణ, సాలక్క గారి శ్రీనివాసులు, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల కన్వీనర్లు రామకృష్ణ, శ్రీనివాసులు, మల్లీ రెడ్డి, విజయ్ కుమార్, మహిళలు పాల్గొన్నారు.

పాల సేకరణ కేంద్రం ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-నంబులపూలకుంట

మండల కేంద్రంలో పాల సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఏపీ రైతు సంఘం నాయకులు నాగిరెడ్డి,సోమిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ ఐ శ్రీధర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పాడి ఉత్పత్తికి అధికారులు చొరవచూపాలని కోరారు. అంతేకాకుండా పాడి రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లిరెడ్డి, బాబా ఫక్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.


వినతిని ఇస్తున్న నాయకులు

4న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

సత్యసాయి పూర్వపు విద్యార్థులు నడిపించే పాలియేటివ్ కేర్ సెంటర్‌లో ఈనెల 4న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 35 సంవత్సరాలకు పైబడిన మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేయబడుతుందన్నారు. ముందుగా ఈ శిబిరానికి వచ్చే మహిళలు 08047103700 కు కాల్ చేసి తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. సాయి నగర్ లో ఎస్ ఎస్ ఎస్ పాఠశాల ఎదురు వీధిలో సత్య సాయి అనుగ్రహ వృద్ధాశ్రమం వెనక ఉన్న ఈ కేంద్రం ఇప్పటికే పుట్టపర్తి పరిసర ప్రాంతాలలోని 750 మంది క్యాన్సర్‌తో దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారికి ఉచితంగా సేవలు అందిస్తోందన్నారు.

ఎల్ఐసి బీమాతో ఆర్థిక వనరులు : డీఎస్పీ

ప్రజాశక్తి - కదిరి అర్బన్

ఎల్ఐసి పాలసీ బీమాతో ఆర్థిక వనరులు ఉన్నట్లేనని డీఎస్పీ శివ నారాయణ స్వామి తెలిపారు. ఎల్ఐసి 69 వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ రంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఎస్పీ మాట్లాడుతూ భారతదేశంలో ఆర్థిక వనరులుగా ఏర్పడి ఎన్నో పరిశ్రమలు నెలకొల్పి కష్టమర్ల కుటుంబాల్లో వెలుగు నింపడమే ధ్యేయంగా ఎల్ఐసి పనిచేస్తోందన్నారు. పరిశ్రమలకు వాహనాలకు ద్విచక్ర వాహనాలకు బీమా చేస్తున్న ప్రజలు వారి జీవితానికి తప్పకుండా బీమా సౌకర్యం చేసుకోవాలని కదిరి ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ రంగారెడ్డి కోరారు.

బదులు ప్రకటన

02-08-2025 వ తేదీన ప్రజాశక్తి మెయిన్ పేజీ అనంతపురం దినపత్రికలో మల్లెల మార్తమ్మ భర్త: మల్లెల సత్యం ,డి/నెంబరు:10- 1098- 536-308, నిజాంవలీ కాలనీ, కదిరి వారి తరుపున కె.రవీంద్ర అడ్వకేట్, కదిరి.వారు ఇచ్చిన బహిరంగ ప్రకటన కు బదులు ప్రకటన ఏమనగా మా క్లయింట్స్ అయినా 1, కె. రామరాజు 2,కె. రఘుపతి రాజు 3, కె.లక్ష్మీదేవమ్మ 4, కె.పాప రాజు 5, కె.అనంత రాజు, డి/నెంబర్ 11- 1- 235, అరవింద నగర్, అనంతపురము.గార్ల తల్లిదండ్రులు అయిన కీ. శేషులు,. కె.ఓబుళ్లయ్య మరియు కె. నారమ్మ లకు పై వారసులు, అయితే ఈ క్రింది షెడ్యూల్ దాఖలా అస్తి డాక్యుమెంటు నెం: 3158/1974, 11- 06- 1974వ తేదీ మా అమ్మ కె.నారమ్మ గారి పేరుతో ఉన్నది. క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి మా క్లయింట్స్‌కు పూర్తి సర్వ హక్కులు కలిగి ఉన్నారు.కాబట్టి మల్లెల మార్తమ్మ భర్త: మల్లెల సత్యం గారికి ఎటువంటి సంబంధం లేదు వారు ఇచ్చిన బహిరంగ ప్రకటన మోస పూరిత ప్రకటన.క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి డాక్యుమెంట్ ఒరిజినల్ మా క్లయింట్స్ వద్ద ఉన్నవి. అందులకు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు కానీ, బ్యాంక్ లోన్లు కానీ, ఇచ్చిన అవి చట్టరీత్యా చెలనేరవు. ఒక వేళ ఎవరైనా అతిక్రమించినచో అటువంటి వారి పైన మా క్లయింట్స్ తీసుకొనబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు బదులరని తెలియజేయడమయినది

షెడ్యూలు

అనంతపురం రెవిన్యూ డివిజన్ అనంతపురం సబ్.డి.రి చేరిన అనంతపురం రూరల్, అనంతపురం గ్రామముపొలం, బాబు సర్వేనెంబరు ఎనె ఎనె హెక్టార్లు సర్కారు ఖుష్కి 406 7.22 2 0.061/2 0.026 51వ ప్లాటుకు
Boundaries:తూర్పు: 50వ నెంబరు గల ప్లాటు,దక్షిణ 61వ నెంబరు గల ప్లాటు,పడమర- 52వ నెంబరు గల ప్లాటు, ఉత్తరము: రోడ్డు
ఈ మధ్య గల తూ.ప 40 అడుగులు లేకా 11.91 మీటర్లు ఉ. ద 70 అడుగులు లేక 21.06 మీటర్లు విశాలంగల 61/2 సెంట్లు గల 51 నెంబరు ప్లాటు

Reddigari Ravichandra, Advocate
Ananthapuramu Cell:9440016686

సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం : కలెక్టర్

పింఛను అందజేస్తున్న కలెక్టర్ చేతన్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు.సోమవారం పుట్టపర్తి మండల పరిధిలోనిపెడబల్లి గ్రామ పంచాయతీ లో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్దిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కషి చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల లబ్దిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శుభదాసు, ఎంపిడిఒ నాగేశ్వర రెడ్డి, తహశీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి పాల్గొన్నారు.

కొత్తచెరువు రూరల్ : ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. కొత్తచెరువు మండల పరిధిలో కొడపగానిపల్లి ఎస్సీ కాలనీలో లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. దేశంలోనే అత్యధిక పింఛన్లు అందజేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. అనంతరం 10 ఏళ్ల వికలాంగుడు మోహన్‌కృష్ణకు ఎమ్మెల్యే ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'పనుల నాణ్యతపై విజిలెన్స్ తనిఖీలు చేపట్టాలి'

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనుల్లో నాణ్యతపై విజిలెన్సు అధికారులు తనిఖీలు చేపట్టాలని అనంతపురానికి చెందిన న్యాయవాది గోవిందరాజులు కోరారు. ఈ మేరకు ఆయన విజిలెన్సు అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్ర భవనాల నిర్మాణాల నాణ్యతపై ప్రజాశక్తి దినపత్రిలో ఆగస్టు 1వ తేదీన 'నాడు నిర్మాణం.... నేడు పగుళ్ళ' అన్న శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీంతో అనంతపురానికి చెందిన న్యాయవాది గోవిందరాజులు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్‌కు పేపర్ క్లిప్పింగ్ తోపాటు ఇదే కాంట్రాక్టర్ గతంలో చేసిన అవినీతిపై సోమవారం ఫిర్యాదు చేశారు. ఇదే కాకుండా 2013 వ సంవత్సరంలో కాంట్రాక్టర్ వై ప్రభాకర్ సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి ఈ కాంట్రాక్టర్ నుంచి రూ. 2. 78 లక్షలను రికవరీ చేస్తూ ఇతన్ని బ్లాక్ లిస్టులో పెట్టడమే కాకుండా ఇప్పటికే ఇతని పేరిట ఉన్న టెండర్ లన్ని రద్దు చేయాలని ఆ సమయంలో అప్పటి మున్సిపల్ కమిషనర్‌కు సిఫార్సు చేశారు. అయితే ఇప్పటివరకు ఆ డబ్బులను రికవరీ చేయకుండా అవినీతికి పాల్పడే కాంట్రాక్టర్ కు పనులు సైతం అప్పగిస్తున్నట్లు న్యాయవాది ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి - ముదిగుబ్బ

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం నాయకులు వెంకటేష్, అవాజ్ నాయకులు బాబ్జాన్, నౌసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు ఆటోకార్మికులతో కలసి సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికులు నష్టపోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో వున్న కార్మికులందరికి ప్రతి నేల 12 వేల రూపాయలు ఇవ్వాలలన్నారు. వాహన మిత్ర ద్వారా 25 రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మికులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

అర్జీదారుల సమస్యలకు వేగవంతంగా పరిష్కారం

జేసీ అభిషేక్ కుమార్

అర్జీదారులతో మాట్లాడుతున్న జేసీ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశతో వచ్చే అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తో పాటు డిఆర్ఓ విజయసారథి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్య నారాయణరెడ్డి, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 174 అర్జీలను స్వీకరించారు. అనంతరం జేసి మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ముఖ్యంగా భూ సమస్యల పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాల మంజూరు, తదితర అంశాలతో కూడిన వినతి పత్రాలు సమర్పించారన్నారు. ఈ సమస్యలన్నీ ఎక్కువగా రెవెన్యూ వారి పరిధిలోనే ఉన్నాయన్నారు. ఆయా తహశీల్దార్లు, సంబంధిత అధికారులు వీటిని చిత్తశుద్ధితో పరిష్కరించాలన్నారు. ఎక్కడైనా మీ పరిధి కాని సమస్యలు ఉంటే కలెక్టరేట్ కు నివేదిక ద్వారా సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కార్మికురాలిపై దాడి ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోండి : సిఐటియు

ప్రజాశక్తి - పరిగి

మండలంలోని కాలువపల్లి టెక్ స్పోర్ట్స్ గార్మెంట్‌లో పనిచేస్తున్న కార్మికురాలిపై దాడి ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్న పల్లవి అనే కార్మికురాలిపై ఎపిఎం మురుగన్ దాడి సంఘటన ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితం అవడంతో స్పందించిన కార్మిక సంఘాల నాయకులు సోమవారం హెచ్ఆర్ మేనేజర్ శ్రీనాథ్ రెడ్డిని కలిశారు. గార్మెంట్స్ పరిశ్రమలో మహిళలపై అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా వారి శ్రమను దోపిడీ చేస్తున్న యాజమాన్యం మహిళా కార్మికుల పైన దాడులకు పాల్పడడం సరికాదన్నారు. మహిళా కార్మికులు జీవనోపాధి కోసం ఎంతో సుదూర ప్రాంతాల నుండి వస్తే వారిపై వేధింపులకు దిగడం అన్యాయన్నారు. మహిళ కార్మికురాలిపై దాడి చేసిన ఏపీఎం మురుగన్‌ను విధుల నుండి తొలగించడమే కాకుండా స్థానిక పోలీస్ స్టేషన్లో అతనిపై కేసు నమోదు చేయించేందుకు యాజమాన్యం ముందుకు రావాలన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా మహిళా కార్మికులకు యాజమాన్యం భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు.. వెంటనే గార్మెంట్స్ లో కార్మికుల కమిటీని ఏర్పాటు చేసి లేబర్ అధికారులకు వివరాలు వెల్లడించాలన్నారు. మహిళలపై జరుగుతున్నా సంఘటనలపై త్వరలో లేబర్ ఆఫీసర్‌ను కలవనున్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పీ శ్రీనివాసులు, రాము, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గార్మెంట్స్ మేనేజర్‌కు వినతి పత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

నిమజ్జన శోభాయాత్రను విజయవంతం చేద్దాం

విగ్రహాల నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ, తదితరులు

ప్రజాశక్తి-హిందూపురం

ఈనెల 4వ తేదీ గురువారం పట్టణంలో జరిగే వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని అధికారులు అందరూ సమన్వయంతో విజయవంతం చేద్దామని పెనుగొండ సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వెంకటేశు అధ్యక్షతన అన్ని విభాగాల అధికారులతో పాటు వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులతో నిమజ్జన కార్యక్రమంపై సబ్ కలెక్టర్ ఆనంద్ కుమార్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా విభాగాల అధికారులు నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన పనుల గురించి సబ్ కలెక్టర్ వివరించారు. వఅగ్నిమాపక శాఖ అధికారులు మత్స శాక వారితో అనుసంధానం చేసుకొని గజ ఈతగాళ్లను సిద్ధంగా పెట్టుకోవడం తో పాటు జాకెట్‌లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు బుధవారం సాయంత్రం నుంచి పట్టణంలో మద్యం విక్రయాలు జరపకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విభాగం అధికారులు అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకొని పట్టడంలో ఎలాంటి చిన్న సంఘటన సైతం జరగకుండా శాంతియుత వాతావరణంలో నిమజ్జనం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్పి మహేష్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, ఎంపిడిఒ సరస్వతి, పట్టణ సిఐలు రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య, ఆయా శాఖల అధికారులతో పాటు వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

గుడ్డం కోనేరు పరిశీలన : హిందూపురం పట్టణంలో ఈ నెల 4న జరిగే గణేష్ నిమజ్జనం శోభయాత్ర, 5న జరిగే మిలాద్–ఉన్–నబీ పండుగను అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. ఈ నెల 5న జరిగే మిలాద్– ఉన్–నబీ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై ముస్లిం మత పెద్దలతో మాట్లాడారు. ఈ నెల 4న గణేష్ నిమజ్జన శోభాయాత్ర, 5న మిలాద్ – ఉన్– నబి పండుగను అందరూ కలిసిమెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా శోభయాత్ర వెళ్లే ప్రధాన రూట్లను పరిశీలించారు. స్కూటర్ ర్యాలీని ప్రారంభించి ఏపీఎస్పీ ప్లటూన్ బలగాలతో జిల్లా ఎస్పీ పోలీస్ కవాతు నిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేసే ప్రాంతాలను పరిశీలించారు. ముఖ్యంగా విగ్రహాలను నిమజ్జనం చేసే గుడ్డం కోనేరు ఎస్పీ పరిశీలించి అక్కడ తీసుకోవాల్సిన చర్యలపై జాగ్రత్తలు బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు దిశా, నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహేష్, సిఐలు రాజగోపాల్ నాయుడు, కరీం, జనార్ధన్, ఎస్ఐలు పాల్గొన్నారు.

ఆలయంలో చోరీ

ప్రజాశక్తి - నల్లచెరువు

మండల పరిధిలోని కమ్మవారిపల్లి అమ్మవారి దేవాలయంలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. దుండగులు ఆలయంలోకి చొరబడి హుండీ పగులకొట్టి నగదును ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

విఆర్ఎ మృతి

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలంలోని మొలకవేముల సానేవారిపల్లి రెవెన్యూ గ్రామ సహాయకుడు నరసింహులు (49)అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ నారాయణ స్వామి రెవెన్యూ సిబ్బందితో కలిసి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం ప్రభుత్వం తరుపున రూ 25వేలను మృతుని భార్య రత్నమ్మకు అందజేశారు. మృతుడు నరసింహులుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

బాధితులకు పరామర్శ

ప్రజాశక్తి-హిందూపురం

పరిగి మండలం పెద్దిరెడ్డిపల్లిలో వినాయక విగ్రహ నిమజ్జనం ఊరేగింపులో జరిగిన అపశృతిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సవిత పరామర్శించారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని వైద్యులకు సూచించారు. ఆదివారం రాత్రి వినాయక విగ్రహ నిమజ్జనం ఊరేగింపులో ట్రాక్టర్ అదుపు తప్పి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మారుతి మృతిచెందాడు. మరో తొమ్మిది మంది తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మంత్రి సవిత ఆసుపత్రిలో బాధితులను పరామర్శించారు. గ్రామంలో మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మద్యం విక్రయాలు జరిపితే చర్యలు

ప్రజాశక్తి-హిందూపురం

ఈనెల 4వ తేదీ గురువారం పట్టణంలో జరిగే వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి మద్యం వ్యాపారం బంద్ చేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య పేర్కొన్నారు. పట్టణంలో ఉన్న బార్ అండ్ రెస్టారెంట్లతో పాటు మద్యం దుకాణ నిర్వాహకులు బుధవారం సాయంత్రం 5 గంటల నుంచి శుక్రవారం ఉదయం 10 గంటల వరకు ఎలాంటి మద్యం వ్యాపారాలు నిర్వహించరాదన్నారు. అదేవిధంగా పట్టణవాసులు కర్ణాటక రాష్ట్రం మద్యం కలిగి ఉన్నా, విక్రయించినా, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సాగునీటి కాలువలకు మరమ్మతులు చేపట్టండి

ప్రజాశక్తి - కొత్తచెరువు

బుక్కపట్నం చెరువు కింద ఉన్న ఆయకట్టు భూములకు వెళ్లే కాలువలకు మరమ్మతులు చేపట్టాలని మానవ హక్కుల సంఘం నాయకులు ఎంవి. పాపన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం కలెక్టరేట్లో నిర్వహించి గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కింద ఆయకట్టు భూములు దాదాపు 4 వేల ఎకరాల వరకు ఉన్నాయన్నారు. చివరి ఆయకట్టు వరకు నీరు అందించి రైతులను ఆదుకోవాలన్నారు. పెద్ద కాలువ, చిన్న కాలువ, గోరంట్లపల్లి కాలువ, తిమ్మరసుకుంట కాలువలు ముళ్లకంప చెట్లతో ఉండటంతో నీరు ముందుకు రావడం లేదన్నారు. తక్షణమే కాలువ మరమ్మతులకు నిధులు మంజూరు చేసి పనులను చేపట్టాలన్నారు.

ఎఫ్‌సిఆర్ఎను రెన్యువల్ చేయాలి

ప్రజాశక్తి - బత్తలపల్లి

ఆర్డీటీకి ఎఫ్‌సిఆర్ఎను రెన్యువల్ చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం ర్యాలీ నిర్వహించి, తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ప్రజలు పెద్ద ఎత్తున బత్తలపల్లిలోని ఫెర్రర్ ఘాట్ వద్దకు తరలివచ్చి ఘాట్ వద్ద నివాళులర్పించారు. అనంతరం 'ఆర్డీటిని కాపాడుకుందాం–ఆర్డీటిని రక్షించుకుందాం'. అనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని 40 గ్రామాలకు చెందిన ప్రజలతో కలిసి ప్రజా సంఘాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు బత్తలపల్లి నాలుగు రోడ్ల కూడలిలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ స్వర్ణలతకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులుకమతం కాటమయ్య, బండల వెంకటేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 95 శాతం పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

జిల్లా వ్యాప్తంగా సోమవారం సాయంత్రానికి 95 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేశామని డిఆర్‌డిఎ పీడీ నరసయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా లోని 2,64,384 మంది లబ్ధిదారులకు మొత్తం 115.68 కోట్లు మంజూరు అయిందన్నారు. మొదటిరోజు 95 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి అయిందన్నారు. మిగిలిన వారికి మంగళవారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

ఇన్‌ఛార్జి కమిషనర్‌గా సాయికృష్ణ

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

ధర్మవరం మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా సాయికృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదే పురపాలక సంఘ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా విధులు కొనసాగిస్తున్న సాయికృష్ణ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతమున్న కమిషనర్ ప్రమోద్ కుమార్ ఉద్యోగ విరమణ చెందడంతో సాయికృష్ణ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టారు. కార్యాలయములోని అధికారులు, సిబ్బంది సాయికృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

కరాటే పోటీల్లో కదిరి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - కదిరి టౌన్

కర్నాటక రాష్ట్రం బెంగుళూరు కోరమంగ్లా ఇండోర్ స్టేడియం లో జరిగిన సౌత్ ఇండియా జోనల్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో కదిరి కరాటే విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సత్తాచాటారు.కట,కుమితే,టీం కటలలో విద్యార్థుల వయస్సు,బరువు ఆధారంగా ఈ పోటీలు జరిగినట్లు మాస్టర్ షాకీర్ తెలిపారు. కదిరి నుండి 8 మంది విద్యార్థులు 14 విభాగాల లో పోటీచేయగా ఉత్తమ ప్రతిభ కనబర్చి 3 బంగారు, 4 వెండి,3 కాంస్య పతకాలు సాధించారన్నారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు

ప్రజాశక్తి-హిందూపురం

కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తోందని ఆ పార్టీ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర పేర్కొన్నారు. సోమవారం హిందూపురం పట్టణ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తలకు తప్పని సరిగా గుర్తింపు ఉంటుం దన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, ఇర్షాద్ అహ్మద్, సునీతమ్మ, నాగమణి, రహమత్ బి, ఆయుబ్, టిడిపి నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజు, నెట్టప్ప, జె పి కే రాము, పరిమళ, డైమండ్ బాబా, ఆర్.ఎం.ఎస్. షఫీవుల్లా, భాస్కర్, అమర్నాథ్, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రమేష్‌కుమార్

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

45వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం

శ్రీ సత్యసాయి జిల్లా మంగళవారం 02-09-2025 8 పేజీలు

పుట్టపర్తిని అగ్రపథంలో నిలుపుతాం..

ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

వార్త 7లో



తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 79 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 80 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 45 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం మున్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి అప్రతిహత ప్రస్థానం

ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు. ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది. 1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి.

2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన దృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్ ప్రారంభం

2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, అప్పటి ప్రజాశక్తి ఎడిటర్ ఎంవిఎస్.శర్మతో పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది.

ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశ పెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

సత్యసాయి శతజయంత్యుత్సవాలకు వేళాయె..

నవంబర్‌లో వారం రోజులు వేడుకలు.. 23న సెలవు ప్రకటించిన ప్రభుత్వం

సత్యసాయి పేరుతో తపాలా బిళ్ల విడుదల..!

పుట్టపర్తికి రానున్న ప్రముఖులు.. ముస్తాబవుతున్న ప్రశాంతి నిలయం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

నవంబర్ 23వ తేదీ సత్యసాయి శత జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సత్యసాయి ట్రస్టు ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ప్రశాంతి నిలయంలో వివిధ అలంకరణలు పూర్తి చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 150కి పైగా దేశాల్లో సత్యసాయి సేవా సమితులు పని చేస్తున్నాయి. శత జయంతి వేడుకలకు దేశంలోని ప్రముఖులు, విఐపిలతో పాటు విదేశాల నుంచి కూడా ప్రముఖులు రానున్నట్లు సమాచారం. నవంబర్ 17 నుంచి 24వ తేదీ వరకూ సత్యసాయి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా ఉత్సవాలు 17వ తేదీ పట్టణంలోని వేణుగోపాలస్వామి రథోత్సవంతో ప్రారంభమవుతాయి. 21న అంతర్జాతీయ మహిళా దినోత్సవం, 22న సత్యసాయి యూనివర్సిటీ స్నాతకోత్సవం, 23న సత్యసాయి శతజయంతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలకు దాదాపు 10 లక్షల మంది భక్తులు రానున్నట్లు ట్రస్టు వర్గాలు, అధికారిక వర్గాలు భావిస్తున్నారు. అందుకు తగిన విధంగా జిల్లా కలెక్టర్ టిఎస్.చేతన్ ఆధ్వర్యంలో ఇప్పటికే సమావేశాలు నిర్వహించి ఏఏ శాఖలు ఏఏ పనులు చేపట్టాలన్న అంశాలపై సమీక్షించారు. ఇటీవల సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె.రత్నాకర్‌తో పాటు ట్రస్టు సభ్యులు ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోడీని సైతం ఉత్సవాలకు ఆహ్వానించారు. ప్రధాని ఈ వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంది. ఇక ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, పలు రాష్ట్రాల గవర్నర్లు, ఇతర దేశాల వివిఐపిలు హాజరయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ట్రస్టుతో పాటు జిల్లా యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, రవాణా, తాగునీరు, మరుగుదొడ్లు, తాత్కాలిక స్నానాల గదులు, విద్యుత్, భోజనం, వసతి ఏర్పాట్లపై సమీక్షిస్తూ, ఆయా శాఖలు అప్రమత్తంగా ఉంటూ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇప్పటికే అధికారులను ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి శతజయంతి ఉత్సవాలను అధికారికంగా ప్రకటించింది. నవంబర్ 23వ తేదీ సెలవుదినంగా ప్రకటించింది. అంతేగాక మున్సిపాలిటీకి రూ. 2 కోట్ల నిధులను కేటాయించింది. ఇంకా అవసరాలకు ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించే అవకాశాలు ఉన్నాయి. సత్యసాయి పేరిట తపాలా బిళ్ల విడుదల చేసే అవకాశం కూడా ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. రహదారుల మరమ్మతులు చేపట్టనున్నారు. చిత్రావతిలో హారతి ఘాట్‌తో పాటు నదీ పరివాహక ప్రాంతం సుందరీకరణ పనులు జరుగుతున్నాయి. వాహనాల పార్కింగ్‌కు ఎనుములపల్లి శిల్పారామం సమీపంలో, కర్నాటక నాగేపల్లి, పెద్ద కమ్మవారిపల్లి చింతతోపు, తదితర ప్రాంతాలను అధికారులు పరిశీలిస్తున్నారు. వైద్య శిబిరాలు, తాగునీటి సౌకర్యంతో పాటు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఇప్పటికే ఆదేశించారు. మరోవైపు ట్రస్టు వర్గాలు ప్రముఖులకు వసతి, భోజనం ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఏదేమైనా ఈ ఏడాది సత్యసాయి శత జయంతి వేడుకలను వైభవంగా ఘనంగా నిర్వహించడానికి ట్రస్టు వర్గాలు, ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టారు.

శ్రీసత్యసాయి జిల్లాకు మూడున్నరేళ్లు..

నేటికీ అద్దె భవనాలే దిక్కు..

ఇరుకు గదులు, అసౌకర్యాల నడుమ విధుల నిర్వహణ

అధికారులకు తప్పని అవస్థలు

కలెక్టరేట్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడి మూడున్నరేళ్లు అవుతోంది. నేటికీ ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక చాలీచాలని అద్దె భవనాలు, సత్యసాయి ట్రస్టు సమకూర్చిన భవనాల్లో అధికారులు పాలన సాగిస్తున్నారు. 2022 మార్చి 4వ తేదీ పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి పేరుతో నూతన జిల్లా అవతరించింది. అయితే నేటికీ ఇంకా కొన్ని శాఖలు అనంతపురం నుంచే పాలన కొనసాగిస్తున్నాయి. సత్యసాయి ట్రస్టు సమకూర్చిన భవన సముదాయంలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నారు. ఆ భవన సముదాయం పక్కనే సత్యసాయి విద్యాసంస్థలు కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రం అయిన పుట్టపర్తిలోని కలెక్టరేట్ వద్ద వివిధ సమస్యలపై ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, చేపడుతున్న ధర్నాలు, నిరసనలు, ఆందోళనల వల్ల విద్యార్థులకు ఇబ్బంది కరంగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. సత్యసాయి మందిరం పడమటి గేట్ సమీపంలో దీనజనోద్ధరణ భవన సముదాయాల్లో తాత్కాలిక ప్రాతిపదికన కొన్ని ప్రభుత్వ కార్యాలయాలు (సుమారు 13 శాఖలు) నిర్వహిస్తున్నారు. అందులో ఇరుకైన గదులతో అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతానికి రాకపోకలు సాగించాలంటే అధికారులు, ప్రజలకు అననుకూలంగా ఉందన్న వాదనలు లేకపోలేదు. అక్కడికి చేరుకోవాలంటే ఆటోలో రూ. 50 ఛార్జి భరించాల్సి ఉంటుంది. అక్కడ ఎటువంటి హోటళ్లు లేవు. అధికారులు కూడా అక్కడికి వెళ్లాలంటే ఇబ్బం దులు పడుతున్నారు. చాలీచాలని ఇరుకు గదులోల కాలం కార్యకలాపాలు సాగిస్తున్నారు. దీనికి తోడు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండ టం లేదన్న విమర్శలు ఉన్నాయి. అలాగే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదురుగా సత్యసాయి ట్రస్టు భవన సముదాయాల్లో మరో 14 ప్రభుత్వ శాఖలు కొనసాగుతున్నాయి. ఇక్కడ కొంచెం మెరుగైన వాతావరణమే ఉంది. రవాణా, హోటళ్లు, తదితర సౌకర్యాలు ఉన్నాయి. మరికొన్ని శాఖలు కొత్తచెరువు, బుక్కపట్నం, మామిళ్లకుంట క్రాస్‌లో నిర్వహిస్తున్నారు. జిల్లా ఏర్పాటుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తున్నారు. అంతో ఇంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా పుంజుకుంది. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రం హిందూపురానికి తరలిపోతుందని పుకార్లు, ప్రచారాలతో ఈ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటు ప్రభుత్వం కానీ, ఇటు అధికారులు, ప్రజాప్రతినిధులు కానీ స్పష్టంగా సమాధానం చెప్పకపోవడంతో లోలోన అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అంతేగాక కలెక్టరేట్‌కు, ఇతర భవన సదుపాయాలకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో భూ సేకరణ చేసినట్లు తెలుస్తోంది. ఇకనైనా కూటమి ప్రభుత్వం కొత్త జిల్లాకు అవసరమైన నిధులు కేటాయించి భవన నిర్మాణాలు చేపట్టాలని, జిల్లా కేంద్రం మార్పు ప్రచారానికి ఫుల్ స్టాప్ పెట్టేలా స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

పుట్టపర్తి జిల్లా కేంద్రం ఏర్పాటు సందర్భంగా నూతన కార్యాలయ భవనాలను పరిశీలిస్తున్న అప్పటి ఉమ్మడి అనంతపురం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

నేటికీ అసౌకర్యాల మధ్య కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలు

ప్రపంచపటంలో పుట్టపర్తి

ప్రజాశక్తి యంత్రాంగం

సత్యసాయి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

పుట్టపర్తి దేశానికే తలమానికం. ఒకప్పుడు చిన్న గ్రామంగా ఉన్న పుట్టపర్తి ఆధ్యాత్మిక గురువు సత్యసాయి బాబా ప్రభావంతో ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందిన సంగతి తెలిసిందే. చిత్రావతి నది ఒడ్డున ఉన్న పుట్టపర్తిలో 1950లో ప్రశాంతి నిలయం ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి పుట్టపర్తిలో సందర్శకుల తాకిడి పెరిగింది. ప్రశాంతి నిలయంలో సత్యసాయి ప్రవచనాలు వినేందుకు దేశ విదేశాల నుంచి నిత్యం వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చేవారు. దీంతో ప్రపంచస్థాయిలోనూ పుట్టపర్తికి ప్రత్యేక గుర్తింపు లభించింది. పుట్టపర్తి కేవలం ఆధ్యాత్మికంగానే కాకుండా విద్య, ఆరోగ్య కేంద్రంగానూ భాసిల్లుతోంది. సత్యసాయి బాబా తాత కొండమ రాజు నిర్మించిన మసీదు, హనుమాన్ ఆలయం, సత్యభామ ఆలయాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. చిత్రావతి నది ఒడ్డున ఉన్న వక్షం, విశ్వవిద్యాలయం వైపు ఉన్న కొండ మీద ఉన్న ధ్యానం చెట్టును భక్తులు సందర్శిస్తుంటారు. సముద్ర మట్టానికి 475 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ పట్టణాన్ని ఒకప్పుడు గొల్లపల్లి అని పిలిచేవారు. నవంబర్ 23, 1926వ సంవత్సరంలో పెద్ద వెంకప్ప, ఈశ్వరమ్మ దంపతులకు జన్మించిన సత్యనారాయణ రాజు (సత్యసాయి)ని అక్కడి ప్రజలు షిర్డీ సాయి అవతారంగా భావించేవారు. అలా ఆయన పుట్టపర్తి సత్యసాయి బాబాగా ప్రపంచ స్థాయిలో ఖ్యాతిగాంచారు. పుట్టపర్తిలో నిర్మించిన ప్రశాంతి నిలయానికి సత్యసాయి బాబే ఆర్కిటెక్ట్, ఇంజినీర్‌గా వ్యవహరించారని చెబుతారు.

పుట్టపర్తిలో చూడదగిన మరికొన్ని ప్రాంతాలు : పుట్టపర్తిని సందర్శించేవారు విమానాశ్రయం, సత్యసాయి ఆశ్రమం, చైతన్య జ్యోతి మ్యూజియం, కోరికలు తీర్చే చింత చెట్టు (కల్ప వృక్షం), శ్రీసత్యసాయి స్పేస్ థియే టర్, ఆశ్రమంలోని ధాన్య వృక్షం, ఆంజనేయస్వామి ఆలయం, గోకులం, గణేష్ గేట్ (గోపురం), సత్యసాయి హిల్ వ్యూ స్టేడియం, సంతాన సంస్కృతి, తదితర ప్రాంతాలను చూడవచ్చు.

సత్యసాయి విమానాశ్రయం

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
నాటు సారా కాచినా, విక్రయించిన చట్టరీత్యా నేరం,
నాటు సారాను నిర్మూలిద్దాం
మెరుగైన సమాజాన్ని నిర్మిద్దాం.
ఎక్సైజ్ శాఖను సహకరించాలని ప్రజలకు విజప్తి.
ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు, శ్రేయోభిలషులకు ప్రజాశక్తికి
45వ వార్షికోత్సవ హృదయపూర్వక శుభాకాంక్షలు...
45
మీ శ్రేయోభిలాషి, చిలమత్తూరు

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45
మండలంలోని, అధికారులకు,
నాయకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవ
సందర్భంగా
"హృదయపూర్వక శుభాకాంక్షలు"
బుట్ట నాగభూషణ నాయుడు
ఆర్.ఎమ్.పి.
తెలుగుదేశ నాయకుడు,
నల్లమాడ

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో
వెలువడుతూ వాస్తవలను వెలుగులోకి
తీసుకొని వస్తూ ముందుకు సాగుతూ
దిన దినాభివృద్ధి చెందుతున్న
ప్రజాశక్తి యాజమాన్యానికి
అధికారులకు పాత్రికేయులకు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు...
45
Anniversary
మీ శ్రేయోభిలాషి
అగలి

జిల్లా కలెక్టర్ టి.ఎస్ చేతన్ గారికి
పుట్టపర్తి ఎమెల్యే పల్లె సింధూర రెడ్డి గారికి,
మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి గారికి,
ఆర్.డ.బ్ల్యు ఎస్ అధికారులకు,
వివిధ శాఖల అధికారులకు మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, బందువులకు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45
వ
వార్షికోత్సవం
ఓబులేసు ఆర్.డబ్ల్యు.ఎస్.జే.ఇ
కొత్తచెరువు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురిస్తూ, ప్రజలకు
అండగా ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తూ
ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ
అందరి మన్ననలను పొందుతున్న
ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలతో....
మీ..
అంగడి. మల్లికార్జున
పంచాయితి కార్యదర్శి
అల్లాపల్లి
అల్లాపల్లి పంచాయితీ, సచివాలయ సిబ్బంది,
అల్లాపల్లి ఓబులదేవర చెరువు మండలము


45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రతి అక్షరం ప్రజల పక్షంగా వుంటూ అభివృద్ధిలో
భాగంగా 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
ప్రజాశక్తి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ....
ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు,
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు....
45వ
ప్రజాశక్తి శ్రేయోభిలాషి,
పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లా


45
వార్షికోత్సవం
మాజి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారికి,
మాజీ మంత్రి, సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి గారికి,
జిల్లా వై.ఎస్.ఆర్.సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ గారికి,
పుట్టపర్తి మాజి ఎమ్మెల్యే దుద్దకుంట శ్రీధర్ రెడ్డి గారికి,
మండల వైసిపి నాయకులకు కార్యాకర్తలకు
బంధువులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
పాదయాత్ర వాల్మీకి శంకర్
జిల్లా వై.ఎస్.ఆర్.సి.పి నాయకులు,
కొత్తచెరువు, శ్రీ సత్యసాయి జిల్లా

సంపత్ కుమార్
జిల్లా విద్యుత్ ఎస్.ఇ.
శ్రీ సత్యసాయి జిల్లా
ప్రజాశక్తికి
45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45
రాజ్యంగా నిర్మాత బి.ఆర్.అంభేద్కర్ గారికి
జిల్లా కలెక్టర్ టి.వి.ఎస్ చేతన్ గారికి,
జిల్లా విద్యుత్ ఎస్.ఇ. సంపత్ కుమార్‌గారికి విద్యుత్
ఎ.ఇ వెంకటేశ్వర్లు గారికి, రైతులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, విద్యుత్ ఉద్యోగులకు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
జి.వెన్నకేశవులు
విద్యుత్‌లైన్ ఇన్స్పెక్టర్, కొత్తచెరువు
A.P.S.P.D.C.L, శ్రీ సత్యసాయి జిల్లా
బి.యుగంధర్
విద్యుత్ లైన్ మేన్, కొత్తచెరువు
A.P.S.P.D.C.L, శ్రీ సత్యసాయి జిలా

సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు ఆర్.జె.రత్నకర్ రాజు గారికి,
రాష్ట్ర బి.సి సంక్షేమ శాఖమంత్రి ఎస్.సవిత గారికి
హిందూపురం ఎంపి.బి.కె.పార్ధసారధి గారికి
పుట్టపర్తి ఎమ్మేల్యే పల్లె సింధూర రెడ్డి గారికి,
మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి గారికి
పుట్టపర్తి నియోజికవర్గంలోని టిడిపి నాయకులకు
కార్యకర్తలకు బందువులకు మిత్రులకు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45
సామకోటి ఆదినారాయణ
టి.డి.పి .జిల్లా కార్యదర్శి
పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లా


ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
45
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం
సందర్భంగా
మండలములోని అధికారులకు,
నాయకులకు,
శ్రేయోభిలాషులకు, మిత్రులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు..
జె. లక్ష్మన్న
ఆర్.ఎస్.ఐ రిటైర్డ్
ఇన్స్‌పెక్టరు, నల్లమాడ


ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండలంలోని, అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవ సందర్భంగా "హృదయపూర్వక శుభాకాంక్షలు"
సతీష్ కొండ బోయన్న
జనసేన మండల ప్రధాన కార్యదర్శి, ఓబులదేవర చెరువు

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రతి నిత్యం ప్రజల పక్షాన నిలుస్తూ..
వారి సమస్యలను ఎత్తి చూపుతూ..
ఎవరికి ఎక్కడ రాజీ లేకుండా పని చేస్తున్న ప్రజల పత్రిక
"ప్రజాశక్తి" 45వ వసంతంలోకి అడుగిడుతున్న
శుభవేళపత్రికకు, యాజమాన్యానికి, సిబ్బందికి
హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి శ్రేయోభిలాషి,
బ్రాహ్మణపల్లి, పుట్టపర్తి మున్సిపాలిటీ, శ్రీ సత్యసాయి జిల్లా

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా జరుగు రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేద్దాం
రక్తదానం చేద్దాం - రక్తదాతలుగా మారుదాం
స్థలం: సత్యసాయి కళ్యాణ మండపం
2-9-2025 ఉదయం 10 గం||లకు
ఇట్లు
జనసేన పార్టీ
నాయకులు, కార్యకర్తలు, అభిమానులు
బుక్కపట్నం


ప్రజాశక్తి కి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా ప్రజల ముందు ఉంచుతూ..
ఎప్పటికప్పుడు తాజా వార్తలను ప్రజలకు అందిస్తూ..
కార్మిక, కర్షకుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న
"ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ" శుభాకాంక్షలు.
అభిమాని
చిలమత్తూరు


అగళి మండలంలో తెలుగుదేశం పార్టీలో
బాగా పనిచేస్తూ నన్ను నా పనిని గుర్తించి
మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నగారు
ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్న గారు
టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి గారు
మండలం ప్రజలకు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్గా నన్ను
ఎంచుకున్న టిడిపి పార్టీ నాయకులకు
ధన్యవాదములు
అగళి మండలం టిడిపి నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కెంచుయాదవ్
మడకశిర మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్

45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో పేద ప్రజల
గుండెచప్పుడును వినిపిస్తూ నిజాలను నిర్భయంగా రాస్తున్న
ప్రజాశక్తి దినపత్రిక 45వ వార్షికోత్సవం సందర్భంగా
మండలంలోని రైతులకు, ప్రజలకు,
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, పత్రికా విలేకరులకు,
యాజమాన్యానికి హృదయపూర్వక
శుభాకాంక్షలతో...
మీ...
హాస్టల్ విద్యార్థినీ, విద్యార్థులు
లేపాక్షి

అగళి మండలంలో 12 సంవత్సరాలు టిడిపి నాయకులు
కార్యకర్తలు మండల కన్వీనర్గా ప్రోత్సహిస్తూ కన్వీనర్గా
పనిచేసే నందుకు నన్ను నా పనులను గుర్తించి మడకశిర
శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు
మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్న గారికి మరియు
టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి గారు
నన్ను ప్రోత్సహించిన అగళి మండల టిడిపి కార్యకర్తలకు
నాయకులకు ఇవే మా హృదయపూర్వక ధన్యవాదములు
అగళి మండలం ప్రజలకు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కుమార్ స్వామి
అగళి మండలం సింగిల్ విండో అధ్యక్షులు

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
లేపాక్షి మండలంలోని,
అధికారులకు,
నాయకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు
ప్రజాశక్తి 45వవార్షికోత్సవ
సందర్భంగా
"హృదయపూర్వక శుభాకాంక్షలు"
మోహన్ నాయక్
సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్
F.P Shop,Gas Agency,
Petrol Bunk Dealers, Lepakshi

ప్రజాశక్తికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా సమాజానికి
తెలియజేస్తూ... దినదినాభివృద్ధి
చెందుతున్న
ప్రజాశక్తి దినపత్రికకు
45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
బోయపల్లె శివారెడ్డి,
అల్లాపల్లి సహకార సంఘం అధ్యక్షుడు
బోయపల్లె మధుబాల
బోయపల్లె, ఓ.డి.చెరువు మండలం

శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధిహామి పిడి,
ఎ.పిడి, ఎం.పిడి. ఓ,
ఎ.పి.ఓ, ఇ.సి గార్లకు
హృదయపూరక శుభాకాంక్షలు
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కేశవరెడ్డి (M.P.D.O) గుడిబండ మండలం
జగదీష్ (A.P.O) ఉపాధిహామిపథకం గుడిబండ మండలం
జగదీష్ (E.C) ఉపాధిహామిపథకం గుడిబండ మండలం
లోకేష్ (T.A) ఉపాధిహామిపథకం, రాళ్ళపల్లి(వి) గుడిబండ మండలం
తిరుమలగౌడ్ (T.A) ఉపాధిహామిపథకం, కలికెర(వి) గుడిబండ మండలం
సతీష్ బాబు (T.A) ఉపాధిహామిపథకం, తాళికెర(వి) గుడిబండ మండలం
సందీప్ (T.A) ఉపాధిహామిపథకం, బంబులబండ(వి) గుడిబండ మండలం
పవిత్ర (T.A) ఉపాధిహామిపథకం, కొంకల్లు(వి) గుడిబండ మండలం
లావణ్య (T.A) ఉపాధిహామిపథకం, గుడిబండ(వి) గుడిబండ మండలం

పుట్టపర్తిని అగ్రపథంలో నిలుపుతాం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో పుట్టపర్తి నియోజకవర్గ తొలి మహిళ ఎమ్మెల్యేగా గెలుపొందడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో పనిచేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. స్వతహాగా తెలుగు అమ్మాయి అయినా ఆమె నాన్న శంకర్ రెడ్డి కేరళ రాష్ట్ర డిజిపిగా పనిచేస్తున్న కారణంగా విద్యాభ్యాసం అంతా కేరళలోనే కొనసాగించారు. ఎంటెక్ గోల్డ్ మెడలిస్ట్ అయిన పల్లె సింధూర రాజకీయాలలో ప్రవేశిస్తారని ఊహించనే లేదు. ఉన్నత కుటుంబంలో జన్మించిన ఆమె పుట్టినిల్లు నుంచి మెట్టినింటికి మరో ఉన్నతమైన కుటుంబానికి కోడలుగా వచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రముఖ విద్యా సంస్థల అధినేత రాజకీయ దురంధరుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కుమారుడు పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి భార్యగా పల్లె సామ్రాజ్యానికి వచ్చారు. మొదటలో ఆమె పివికెకె విద్యాసంస్థలో డైరెక్టర్ గా పని చేస్తూ తనకున్న ఇద్దరు పిల్లలను చూసుకుంటూ గడుపుతూ వచ్చారు. తన మామ మంత్రి అయినా ఆమె, ఆమె భర్త రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. భార్యాభర్తలు ఇద్దరూ ఉన్నత విద్య అభ్యసించిన వారైనందున విద్యాసంస్థల అభివృద్ధికి కృషి చేస్తూ వచ్చారు. అయితే 2024 ఎన్నికలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికే టిడిపి టికెట్ వస్తుందని అందరూ భావించినప్పటికీ అనూహ్యంగా ఆయన కోడలు అయినా పల్లె సింధూర రెడ్డి వైపు టిడిపి అధిష్టానం మొగ్గుచూపి మహిళా అభ్యర్థుల ప్రాతినిథ్యం దామాషా ప్రకారం టికెట్ కేటాయించింది. మామ రాజకీయ అనుభవం, ఆయన చేసిన అభివృద్ధి, మంచితనంతో పాటు భర్త సహకారంతో ఎప్పుడూ బయట అడుగుపెట్టని సింధూర రెడ్డి ఎన్నికలలో నియోజకవర్గంలోని గ్రామ గ్రామానికి వెళ్లి ప్రచారం చేశారు. ఆ ఎన్నికలలో ఆమె విజయం సాధించారు. టిడిపి జనసేన బిజెపి కూటమిగా ఏర్పడి పోటీ చేసి రాష్ట్రంలో అఖండ విజయం సాధించడం జరిగింది. ఎన్నికలు జరిగి ఏడాది దాటి మూడవ నెల గడిచిపోయింది. అసెంబ్లీలోకి మొదటిసారి ప్రవేశించినప్పటికీ ప్రజా సమస్యలపై తన వాణిని వినిపించిన సింధూర రెడ్డి పెద్దల ప్రశంసలు పొందారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి తీసుకున్న చర్యలు, చేసిన అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్తు కార్యాచరణపై ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె పలు విషయాలను వెల్లడించారు.

ప్రశ్న : మీకు టికెట్ రావడం, గెలవడం గురించి ఎలా భావిస్తున్నారు?

జవాబు : నాకు టికెట్ వస్తుందని కలలో కూడా ఊహించలేదు. అయినా నేను ఎన్నికల ప్రచారంలో రాణించగలనా అని మొదట భయపడ్డాను. నిర్విరామంగా దాదాపు 20 రోజులపాటు రాత్రింబవళ్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాను. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు నన్ను తమ ఆడబిడ్డగా ఆశీర్వదించి గౌరవించారు. మా మామ పల్లె రఘునాథరెడ్డి ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, విప్‌గా, మంత్రిగా ఈ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. ఆయన చేసిన సేవలే నా గెలుపు సాధ్యమైంది. ముఖ్యంగా నా భర్త వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి సహకారంతో ఎన్నికలలో గెలవడం జరిగింది. శ్రీ సత్య సాయి నడయాడిన ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి నుంచి తొలిసారి మహిళగా ప్రాతినిధ్యం వహించడం చంద్రబాబు సారథ్యంలో పనిచేయడం నా అదృష్టంగా భావిస్తున్నా. తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టి నియోజకవర్గం సమస్యలు సభ దృష్టికి తీసుకురావడం నాకు ఒక మధురానుభూతిగా నిలిచిపోతుంది.

ప్రశ్న : ఇప్పటివరకు మీరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి గురించి వివరించండి..

జవాబు : నియోజకవర్గంలో రహదారులు లేని గ్రామాలకు సిసి రహదారులు ఏర్పాటు, పక్కగృహాల నిర్మాణాలు వేగవంతం, నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించడం, నూతన పింఛన్లు మంజూరు, గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం, రేషన్ కార్డు మంజూరు తదితర కార్యక్రమాలు సుమారు రూ. 450 కోట్లతో చేపట్టడం జరిగింది. సీఎం సహాయ నిధినుంచి సుమారు వందమందికి ఆర్థిక సహాయం అందించాం. సత్య సాయి శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వ వేడుకలుగా గుర్తించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించి నవంబర్ లో జరిగే వేడుకలకు ప్రభుత్వపరంగా నిధుల మంజూరుకు హామీ ఇచ్చారు. నవంబర్ 23న సత్యసాయి శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ప్రభుత్వం ఆరోజు సెలవు రోజుగా ప్రకటించింది. ఇప్పటికే చిత్రావతి నది సుందరీ కరుణ పనులు చేపట్టడం జరుగుతోంది.

ప్రశ్న: భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి?

జవాబు:నియోజకవర్గంలోని 193 చెరువులకు హంద్రీనీవా నీరు అందించి ఈ ప్రాంతంలో సాగు, తాగునీటికి ఇబ్బంది కాకుండా సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తాం. గత వైసిపి ప్రభుత్వంలో చెరువులు నింపుతామని రూ. 865 కోట్లు నిధులు మంజూరు అయ్యాయనిమాటలు చెప్పి ప్రజలను మభ్య పెట్టారే తప్ప ఏమి చేయలేదు. తాము ఎన్నికలలో చెప్పిన మేరకు 193 చెరువులకు నీరు అందించేందుకు త్వరలో పనులు ప్రారంభిస్తాం. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తాం. ఇందుకు కప్పల బండ గ్రామ పొలంలో 110 ఎకరాల భూ సేకరణ కూడా జరిగింది. పుట్టపర్తిలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి జూనియర్ డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి కూటమి ప్రభుత్వం ప్రకటించిన మేరకు గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లతో గృహ నిర్మాణాలు చేపట్టడానికి చర్యలు తీసుకుంటాము. కర్నాటక నాగేపల్లి వద్ద అసంపూర్తిగా నిలిచిపోయిన టిట్కో ఇళ్లను పూర్తి చేసి వినియోగంలోకి తెస్తాం. పుట్టపర్తిని పర్యాటక రంగంగా తీర్చిదిద్దడానికి అన్ని చర్యలు తీసుకుంటాము. గతంలో మా మామ మంత్రిగా ఉన్నప్పుడు సుమారు రూ. 70 కోట్లతో చిత్రావతిలో చెక్ డ్యాం నిర్మించడం జరిగింది. దీనివల్ల పట్టణంలో నీటి సమస్య తీరింది. సత్యసాయి ట్రస్టు వారి సహకారంతో నదిలో సత్యసాయి విగ్రహం నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటాము. కేంద్ర ప్రభుత్వం ఈ జిల్లాలో జాతీయ రహదారులు ఏర్పాటు చేస్తోంది. భవిష్యత్తులో ఈ ప్రాంతం బిజినెస్ హబ్‌గా మారే అవకాశం ఉంది.

ప్రశ్న : కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించండి?

జవాబు : కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారు. తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు ఒక్కొక్కరికి రూ.13వేలు అందించడం జరిగింది. అన్నదాత సుఖీభవ క్రింద మొదటి విడత రూ.7వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేశాం. ఒక్కొక్క ఇంటికి ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, స్త్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళ ఉచిత బస్సు ప్రయాణం, చేనేతలకు, నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఇలా ఎన్నో పథకాలు రాజకీయాలకు అతీతంగా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుంది. మహిళా సంఘాల ద్వారా ప్రతి మహిళను లక్షాధికారిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం.

ప్రశ్న : మహిళలకు మీరు ఇచ్చే సూచనలు సలహాలు ఏమిటి?

జవాబు : గత ఐదేళ్లుగా రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగింది. వ్యవస్థలు అన్నీ కూలిపోయాయి. కూటమి ప్రభుత్వం వాటిని మెరుగుపరచడానికి ఎంతో కృషి చేస్తోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన హామీలను అమలు చేయడం జరుగుతుంది. వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను.

రాష్ట్రాభివృద్ధి 'బాబు'తోనే సాధ్యం

టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ

టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ

ప్రజాశక్తి - కొత్తచెరువు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దశలవారీగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు. సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా తక్షణమే పింఛన్ల పెంపును చేపట్టారన్నారు. అనంతరం ఉచిత గ్యాస్, తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్న కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు. అమరావతిలో రూ.60 వేల కోట్లతో ప్రభుత్వ భవన నిర్మాణాలు, అభివృద్ధి పనులు నిర్వహించడం జరుగుతోందన్నారు. శ్రీసత్య సాయి జన్మదినోత్సవాన్ని రాష్ట్ర పండుగ గా నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. హంద్రీనీవా కాలువల ద్వారా కృష్ణా జలాలను తరలించి చెరువులను నింపి రైతులకు సాగునీరు అందిస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. అనర్హులైన వికలాంగుల పింఛన్లు తొలగించారని అర్హులైన వికలాంగులకు తిరిగి పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. వీటి పైన ప్రతిపక్షం లేనిపోని ఆరోపణలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు.

పుట్టపర్తి.. ప్రత్యేకం..!

గ్రామం నుంచి జిల్లాకేంద్రంగా రూపాంతరం

పుట్టపర్తి... బహుశా ఈ పేరు తెలియని వారు ఉండరేమో. ఎందుకంటే ఈ పట్టణానికి ప్రపంచ స్థాయి గుర్తింపు ఉంది. మీరు 'ఏ ప్రాంతం వారు'.? అంటే మాది పుట్టపర్తి అని చెప్పగానే ఎదుటి వారికి గుర్తుకు వచ్చే ప్రాంతం. అంతలా పుట్టపర్తికి ఖ్యాతి లభించింది. సత్యసాయిబాబా రాకతో పుట్టపర్తి రూపమే మారిపోయిందని చెప్పాలి. ప్రపంచ దృష్టి సత్యసాయిబాబా మీద పడడంతో పుట్టపర్తి అనతికాలంలో పర్యటక కేంద్రంగా మారింది. సత్యసాయిట్రస్టు, ప్రభుత్వాలు సంయుక్తంగా పుట్టపర్తి అభివృద్ధిపై దృష్టి సారించడంతో అంచెలంచెలుగా దీని రూపం మారుతూ వచ్చింది. కుగ్రామంగా ప్రారంభం అయిన దీని చరిత్ర ప్రస్తుతం జిల్లా కేంద్రం స్థాయికి ఎదిగింది. పుట్టపర్తిని శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంగా మార్చడంతో మరింత గుర్తింపు లభించింది.

పుట్టపర్తికి తొలుత గొల్ల పాళ్యం... ఆ తరువాత వాల్మీకిపురం అనే పేరు ఉండేదని అక్కడి స్థానికులు చెబుతుంటారు. సత్యసాయిబాబా వచ్చిన తరువాత పుట్టపర్తిగా రూపాంతరం చెంది ప్రపంచదేశాలను ఆకర్షించేలా తయారైంది. కనీసం బస్టాండు కూడా లేని ఆ ప్రాంతంలో ఏకంగా ఎయిర్‌పోర్టు వచ్చింది. రోడ్డు మార్గం కూడా లేని ఊరికి రైళ్లు వచ్చాయి. జిల్లాల పునర్విభజనలో పుట్టపర్తికి ప్రాధాన్యతను ఇస్తూ ప్రభుత్వం దీనిని జిల్లా కేంద్రంగా గుర్తించింది. అంతర్జాతీయ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న పుట్టపర్తిని శ్రీ సత్యసాయి జిల్లాగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా 2022 ఏప్రిల్ 4వ తేదీ నుంచి సత్యసాయి జిల్లా పాలన ప్రారంభం అయ్యింది. సత్యసాయి జిల్లా పరిధిలోకి పుట్టపర్తి, కదిరి, హిందూపురం, మడకశిర, పెనుకొండ, ధర్మవరం నియోజకవర్గాలతో పాటు, రాప్తాడు నియోజకవర్గంలోని చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలు ఉన్నాయి. సత్యసాయి జిల్లా విస్తీర్ణం 9వేలకు పైగా చదరపు కిలోమీటర్లుగా ఉండనుంది. సత్యసాయి బాబా ఉన్న ప్రాంతం కావడంతో పాటు పర్యాటక కేంద్రం, విద్య, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండడంతో ప్రభుత్వం పుట్టపర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటించింది.

పుట్టపర్తికి రాజకీయ గుర్తింపు

పర్యాటక, అధ్యాత్మిక కేంద్రంగా గుర్తింపు తెచ్చుకున్న పుట్టపర్తి, రాజకీయంగానూ అంతే ప్రాముఖ్యతను సంతరించుకుంది. 2009కి పూర్వం వరకు కేవలం మండల కేంద్రంగానే ఉన్న పుట్టపర్తి ఆ తరువాత పుట్టపర్తి నియోజకవర్గ కేంద్రంగా రూపాంతరం చెందింది. జిల్లాలో ఎక్కువ మండలాలతో అతి పెద్ద నియోజకవర్గంగా పుట్టపర్తికి గుర్తింపు ఉంది. ఈ ప్రాంతం నుంచి పలువురు ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రులుగా పని చేశారు. అగిశం వీరప్ప నుంచి పల్లె రఘునాథరెడ్డి వరకు పలువురు క్యాబినెట్ మంత్రులుగా పని చేశారు. ప్రస్తుతం పల్లె సింధూర రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు.

ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే సింధూరారెడ్డి, రఘునాథ్‌రెడ్డి



ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే సింధూరారెడ్డి, పక్కన రఘునాథ్‌రెడ్డి

పుట్టపర్తి అభివృద్ధే ధ్యేయం

కొత్త జిల్లాగా ఏర్పాటైన పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాలా కూటమి ప్రభుత్వంలో చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని అర్హులకు అందిస్తూ, అభివృద్ధిపై దృష్టి సారించామన్నారు. ఇప్పటికే అర్హులందరికీ తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, ఉచిత గ్యాస్ తదితర అన్ని పథకాలనూ ప్రజలకు అందించామన్నారు. ఇక పుట్టపర్తిని అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు.

ప్రజాశక్తి- పుట్టపర్తి అర్బన్

ఇంటింటికీ కార్యక్రమంలో ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి

ఉచిత బస్సు సందర్భంగా భారీ ర్యాలీ

మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, మాజీ మంత్రి రఘునాథ్‌రెడ్డి

మంత్రితో కలిసి ఉచిత బస్సును ప్రారంభిస్తూ

బస్సులో టికెట్ చూపుతున్న మంత్రి, ఎమ్మెల్యే



మహిళా సంఘాలకు మెగా చెక్కు అందజేస్తూ..

భూమిపూజ చేస్తున్న పల్లె





బోరు వేయిస్తున్న ఎమ్మెల్యే సింధూరారెడ్డి



ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99318, 534
విజ్ఞప్తి ...
స్థానిక వార్తల కోసం
ప్రజాశక్తి చందా దారులుగా చేరండి.
9490099321
నెంబర్లను సంప్రదించండి.